తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాదాద్రి భువనగిరి

గురువారం 26 మార్చి 2026 | పేజీలు : 8

Follow :

# గ్రామాలలోని ప్రజలు భక్తిశ్రద్ధలను అలవర్చుకోవాలి

- ఇరిగేషన్ అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి
- ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి



**పెన్ పహాడ్, మార్చి 25 (జనంసాక్షి) :** గ్రామాలలోని ప్రజలు భక్తి భావాన్ని అలవర్చుకోవాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని మెగ్య తండా ఆవాస గ్రామం గంగ్లీ తండలో గ్రామ సర్పంచ్ భూక్యా రాజు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి స్థలదాత గ్రామానికి చెందిన మాలోత్ సంగ్యా గంసి దంపతుల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అందించిన ఐదు గుంటల భూమిని విరాళంగా అందించారు.స్థలంలో దాతల సహకారంతో ఏర్పాటుచేసిన మిగతా 7లో

## శ్రీరామ నవమికి భద్రాచలానికి
# 30 ప్రత్యేక బస్సులు



**ఖమ్మం, మార్చి 25, (జనంసాక్షి) :** శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని భద్రాచలంలో జరగనున్న శ్రీ సీతారామ స్వామివారి కళ్యాణానికి భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఖమ్మం డిపో నుంచి భద్రాచలానికి మొత్తం 30 ప్రత్యేక బస్సు సర్వీసులు నడపనున్నట్లు డిపో మేనేజర్ శివప్రసాద్ వెల్లడించారు. ఈ సర్వీసులు మార్చి 26 మరియు 27 తేదీల్లో అందుబాటులో ఉండనున్నాయి. 26వ తేదీ మధ్యాహ్నం నుంచి 27వ తేదీ అర్ధరాత్రి వరకు బస్సులు నిరంతరం రాకపోకలు సాగిస్తాయని తెలిపారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శనం చేసుకునేందుకు ఈ ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక సర్వీసుల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం కూడా వర్తిస్తుందని తెలిపారు. మహిళా ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు. భక్తులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని సులభంగా భద్రాచలానికి చేరుకోవాలని అధికారులు కోరుతున్నారు.

## వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు
# అనుమతి పత్రాలు కలిగి ఉండాలి
## ఎస్సై ఆర్ క్రాంతి కుమార్



**తుంగతుర్తి మార్చి 25 (జనంసాక్షి)** ప్రతి ఒక్క వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు వాహనానికి సంబంధించిన అనుమతి పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని తుంగతుర్తి ఎస్ఐ ఆర్ క్రాంతి కుమార్ అన్నారు, బుధవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో డ్రైవర్లకు అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు, రోడ్డు ప్రయాణ సమయంలో ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారానే ప్రమాదాలు నివారించవచ్చునని తెలిపారు. ప్రయాణం చేసేటప్పుడు వాహన దారులు తీసుకునే జాగ్రత్తలు శ్రీరామరక్ష అని ప్రతి ప్రయాణం సురక్షిత గమ్యాన్ని చేరుకోవాలని కోరారు. రోడ్డుపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ బాధ్యతగా నడుచుకోవాలని రోడ్డు నియమ నిబంధనలను పాటించాలని కోరారు. డిఫెన్స్ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరగకుండా సురక్షితంగా గమనిస్తానాలు చేరుకోవచ్చని తెలిపారు. నిబంధనలను పాటిస్తూ వాహనాలు నడపాలని అన్నారు. పరిస్థితులను అంచనా వేస్తూ ముందుకు సాగాలని ఇతరులకు ఇబ్బంది కలిగించకూడదని ప్రమాదాలకు కారణం కాకూడదని కోరారు.

# గ్రామ సర్పంచుల హక్కులను సాధిద్దాం



4లో

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి
# స్థలం కేటాయింపు పట్ల హర్షం
## ఆర్డీఆర్ భవనంగా నామకరణం చేస్తాం

వార్తా లోపలి పేజీలో

# యువత స్వశక్తితో ఎదగాలి



**సూర్యాపేట(జనంసాక్షి):** యువత స్వశక్తితో ఎదిగి ఆదర్శంగా నిలవాలని ఆర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గుడుగుంట్ల గోవర్ధన్ గౌడ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రామలింగేశ్వర టాకీస్ రోడ్డులో తరుణ్ ఆర్ట్స్ షాప్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధితో రాణించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ యూనియన్ సభ్యులు నసీర్ బాయ్, శ్రీను, అలీ, భవాని, మనో, కీర్తి సతీష్, విష్ణు,సత్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా మట్టి తొలగింపు

**హాలియా, మార్చి 25 జనంసాక్షి:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన?ప్రగతి ప్రణాళికలో భాగంగా హాలియా పురపాలక పరిధిలో కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పురపాలక సంఘం చైర్మన్ చింతల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి ప్రధాన రహదారి వెంట ఉన్న దుకాణాల ముందు పరిశీలన చేపట్టారు. కొన్ని దుకాణాల ముందు లోపలికి వెళ్లేందుకు మట్టి వేసి ఎత్తు ఏర్పాటు చేయడం వల్ల ప్రయాణికులకు ఇబ్బందులు కలుగుతున్నాయని గుర్తించారు. వెంటనే ఆ మట్టిని తొలగింపజేశారు.ఇకపై దుకాణాల ముందు మట్టి వేయకుండా, స్థిరమైన ఏర్పాట్ల కోసం కాంక్రీటుతో ఎత్తులు నిర్మించుకోవాలని దుకాణ యజమానులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పురపాలక సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



**సూర్యాపేట( జనంసాక్షి):** సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేద ప్రజలకు ఖరీదైన వైద్యం అందుతుందని తెలంగాణ రాష్ట్ర పర్యటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో 24 మంది లబ్ధిదారులకు రూ.926500 విలువైన చెక్ లను అందజేసి మాట్లాడారు.గత 20 నెలల్లో తమ తరుపున 98 మంది లబ్ధిదారులకు దాదాపు 4025500 రూపాయలు అందించామని తెలిపారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదలందరికీ ఆరోగ్య భద్రత కల్పించాలని ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి చేయని విధంగా సీఎం రిలీఫ్ ఫండ్ పేరు మీద 1000 కోట్లకు పైగా నిధులను మంజూరు చేశారని తెలిపారు.సీఎం రిలీఫ్ ఫండ్ అనేది పేద ప్రజలకు ఒక వరం లాగా మారిందన్నారు. పార్టీలకు అతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్ అర్హులకు అందిస్తామన్నారు.తమకు సహకరిస్తున్న ఎంపీ రఘువీర్ రెడ్డికి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల వారి కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, కౌన్సిలర్ కొణతం రాజేష్ రెడ్డి,జ్యోతి కరుణాకర్, వల్దాస్ దేవేందర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం వాలిడేషన్ యాక్ట్ 2025 ను వెంటనే ఉపసంహరించుకోవాలి

**దేవరకొండ, మార్చి 25(జనం సాక్షి)**
కేంద్ర ప్రభుత్వం వాలిడేషన్ యాక్ట్ 2025 ని వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు తాడిశెట్టి నరసింహ, కార్యదర్శి అంకం చంద్రమౌళి అన్నారు. బుధవారం పట్టణంలోని ఆర్డీవో, తాసిల్దార్ పెన్షనర్స్ సమస్య పరిష్కారం కోసం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వాలిడేషన్ యాక్ట్ 2025 విశ్రాంత ఉద్యోగుల పాలిట శాపంగా మారిందన్నారు. ఈ చట్టం వలన 2026, జనవరికి ముందు రిటైర్ అయినా వారికి పెన్షన్ లో ఎలాంటి పెరుగుదల ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. 2026, జనవరి తర్వాత ఉద్యోగ విరమణ పొందిన వారికి మాత్రమే పీ ఆర్ సీ, డీ ఆర్ లతో పాటు ఇతర బెనిఫిట్స్ వర్తిస్తాయనడం అన్యాయమన్నారు. కేంద్ర ప్రభుత్వం వివక్షతను విడనాడాలని వెంటనే వాలిడేషన్ యాక్ట్ 2025 ను ఉపసంహరించాలని వారు డిమాండ్ చేశారు. లేనిచో రాష్ట్ర కమిటీ ఆదేశాలతో మరిన్ని నిరసన, ఆందోళన కార్యక్రమాలు కూడా చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పంగునూరు లింగయ్య,సహా అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్, పడమటి శాంతకుమారి, గంధం వసంత, సంయుక్త కార్యదర్శి వనం బుచ్చయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, ప్రచార కార్యదర్శి పగిడిమర్రి సత్యమూర్తి, కార్యవర్గం సభ్యులు బొలుసాని సత్యనారాయణ, తాడిశెట్టి సుదర్శన్, ముసిని వీరయ్య, మౌలానా, వెంకన్న, గుమ్మడవల్లి కోటయ్య, సల్వాది పెద్దులు, లాలు నాయక్ మరియు 40 మంది సభ్యులు పాలుగొన్నారు.




- ❑రిటైర్డ్ ఉద్యోగులకు కు అన్యాయం చేయడం కేంద్ర ప్రభుత్వానికి మంచిది కాదు
- ❑తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యవర్గం

# అసెంబ్లీ ముట్టడికి యువత సిద్ధం కావాలి

## డివైఎఫ్ఐ పిలుపు

### మార్చి 26 అసెంబ్లీ ముట్టడికి యువత రండి

### భావన ఆదినారాయణ

**మేళ్లచెరువు (జనంసాక్షి)**



డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మార్చి 26న నిర్వహించనున్న అసెంబ్లీ ముట్టడిని విజయవంతం చేయాలని మండల కార్యదర్శి భావన ఆదినారాయణ యువతకు పిలుపునిచ్చారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. ఇప్పటికే రెండు బడ్జెట్లు ప్రవేశపెట్టినా ప్రజలకు, ముఖ్యంగా యువతకు ఉపయోగపడే విధంగా ఎటువంటి పురోగతి కనిపించడం లేదన్నారు. యువతకు హామీ ఇచ్చిన నిరుద్యోగ భృతి ఇప్పటివరకు అమలు కాలేదని, జాబ్ క్యాలెండర్ ప్రకటించలేదని, ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేయలేదని ఆరోపించారు. అలాగే యూత్ డిక్లరేషన్ హామీలను కూడా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందన్నారు.రాజీవ్ యువ వికాస్ పథకాన్ని తక్షణమే అమలు చేయాలని, క్రీడారంగ అభివృద్ధికి వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం నిర్వహించే అసెంబ్లీ ముట్టడికి యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భావన ఆదినారాయణ కోరారు.



# జన జాగరణ కమిటీ కోసం సమావేశం

**చింతపల్లి, మార్చి 25(జనం సాక్షి)**
రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 100 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా భారత దేశమంతట హిందూ సమ్మేళనాలు నిర్వహించాలని నల్లగొండ విభాగ్ కాసం సత్యనారాయణ అన్నారు...
ఈ సందర్భంగా చింతపల్లి ఉప మండల కేంద్రంలో నిర్వహించే హిందూ సమ్మేళనానికి సంబంధించి జాగరణటోలిని ఏర్పాటు చేశారు .ఈ జాగారణటోలి ఉప మండల పరిధిలోని హిందుత్వ అభిమానులందరినీ ఏకం చేసి వారితో ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసి వారి ద్వారా మండల కేంద్రంలో వైభవోపేతంగా హిందూ సమ్మేళనాన్ని నిర్వహించడానికి యోజన చేశారు ఈ హిందూ సమ్మేళనం ఆధ్యాత్మికవేత్తల ఉపన్యాసాలు ధార్మిక కార్యక్రమాలు మొదలైన కార్యక్రమాలతో హిందువులందరిలో సామాజిక సమరసత వెల్లివిరుస్తూ ఆధ్యాత్మిక బంధు భావన పెంపొందించేందుకు దోహదం చేస్తుందని తెలిపారు.ఈ సమావేశంలో గోలి కిరణ్, సతీష్,,శ్రీనివాస్ రెడ్డి ,బొడ్డు మహేష్,ప్రదీప్ ,అభినవ్,. కృష్ణ,మహేష్ చంద్రశేఖర్,శివ, పాల్గొన్నారు.

# డిఫెన్స్ డ్రైవింగ్ చేస్తే ప్రమాదాలు జరగవు

## ఎస్సై రవీందర్..

నేరేడుచర్ల( జనంసాక్షి )
రోడ్డు ప్రయాణ సమయంలో ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారానే ప్రమాదాలు నివారించవచ్చునని ఎస్ఐ రవీందర్ అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నేరేడుచర్ల మండల పరిధిలో అరైవ్ ఆలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రజలకు వివరించారు. రోడ్డు పై ప్రయాణించే ప్రతి ఒక్కరూ బాధ్యతగా నడుచుకోవాలని రోడ్డు నియమ నిబంధనలను పాటించాలని.డిఫెన్స్ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరగకుండా సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవచ్చని తెలిపారు.






# కుర్మపల్లి పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

**చింతపల్లి, మార్చి 25(జనంసాక్షి)**
చింతపల్లి మండలంలోని ఎంపీపీఎస్ కుర్మపల్లి పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన వార్షికోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల ఆవరణలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పాటలు, నృత్యాలు, నాటికలు ద్వారా విద్యార్థులు తమ ప్రతిభను అద్భుతంగా ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యా అధికారి ఎన్.అంజయ్య , హాజరైనారు.ఈ సందర్భంగా ఎంఈఓ అంజయ్య మాట్లాడుతూ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు సమన్వయంతో పాఠశాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ప్రశంసించారు.గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ మాట్లాడుతూ, పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను 37 నుండి 87కి పెంచడం ఎంతో ప్రశంసనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారెడ్డి నారాయణ రెడ్డి, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ శ్రీమతి రామావత్ లక్ష్మి, జడ్.పి.హెచ్.ఎస్ కుర్మపల్లి ప్రధానోపాధ్యాయులు పద్మాచారి , గ్రామ సర్పంచ్ కట్టా మహేష్ , ఉప సర్పంచ్ పుప్పాల శ్రీశైలం,పాల్గొన్నారు..

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ప్రయివేటు పాఠశాల డ్రైవర్లు

**దేవరకొండ, మార్చి 25 (జనంసాక్షి)**



దేవరకొండ పట్టణానికి చెందిన ఓ ప్రైవేటు పాఠశాల బస్సు డ్రైవర్ కేశగోని వెంకటేశ్వర్లు ఇటీవల కాలంలో మృతి చెందారు. బుధవారం మృతుని కుటుంబానికి స్థానిక ప్రైవేట్ పాఠశాల బస్సు డ్రైవర్లు అందరూ కలిసి పదకొండు వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఆ కుటుంబాన్ని కి అండగా ఎల్లవేళల మేము ఉంటాం అని బరోసా కల్పించారు. చిన్న వయసులోనే కేశగోని వెంకటేశ్వర్లు చనిపోవడం బాధాకరం అన్నారు. మృతునికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.గౌస్, ఆఫ్జాలోద్దీన్, పగిళ్ల శ్రీను,సుధాకర్, రామకృష్ణ, హాజీ,జమీర్, ఫజల్, ముబీన్, తదితరులు పాల్గొన్నారు.



# సిసి రోడ్ల పనులు ప్రారంభం

**సంస్థాన్ నారాయణపురం. మార్చి 25. (జనంసాక్షి):**
యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని కొత్తగూడెం గ్రామంలో బుధవారం ఉపాధి హామీ నిధులతో, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో 20 లక్షల రూపాయల తో సీసీ రోడ్డు పనులను కొత్తగూడెం సర్పంచ్ చెరుకుపల్లి బీరయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాచకొండ సాలమ్మ, వార్డు సభ్యులు గుర్రం రమేష్, బాలగోని మల్లేష్, నీళ్ల అరుణ, రొమ్ముల సత్యం, గణం శివశంకర్, రాచకొండ సుర్కంటి జనార్దన్ రెడ్డి, గ్రామ పెద్దలు సిరిపంగి బుచ్చయ్య, బాలగోని భూపాల్, బాలగోని మల్లేష్, పద్మయ్య, రాచకొండ జంగయ్య, కోడూరు నరసింహ, కొండూరు బిక్షం, రాచకొండ కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.


# ఉచిత మెగా ఆరోగ్య వైద్య శిబిరం విజయవంతం

**చింతపల్లి, మార్చి 25(జనంసాక్షి)**
చింతపల్లి మండల కేంద్రంలోని ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక లో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్పెషలిస్ట్ వైద్యులచే మెగా హెల్త్ క్యాంపు విజయవంతంగా నిర్వహించారు.. ఈ క్యాంపుకు ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ కాసారపు శ్వేత శ్రీనివాస్ , ఉప సర్పంచ్ రెహానా బేగం సిద్ధిక్ బాబా ప్రారంభించారు..క్యాంపు లో నల్గొండ జనరల్ హాస్పిటల్ వైద్యులచే స్పెషలిస్ట్ సేవలు మండల ప్రజలు వినియోగించుకున్నారు.. క్యాంపు లో జనరల్ ఫిజీషియన్ , ఆర్థోపెడిక్ , పిడియాట్రిక్ ,డెంటల్ , గైనకాలజిస్ట్ , కంటి వైద్యులచే ట్రీట్మెంట్ , సలహాలు ,రక్త పరీక్షలు చేయించుకున్నారు.. అవసరమైన రోగులకు మెడిసిన్స్ ఉచితంగా అందజేశారు.. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగము చేసుకున్నారని వైద్యాధికారి డా.శ్రీదేవి తెలిపారు..



# కొండమల్లేపల్లి పశువుల సంత వేలం 3 కోట్ల 80 లక్షల ఒక వెయ్యి

✧బహిరంగ వేలంలో గుత్తేదారుల మధ్య హోరాహోరీగా పోటీ ✧రికార్డు స్థాయిలో వేలం దక్కించుకున్న వర్కాల భాస్కర్ రెడ్డి



**కొండమల్లేపల్లి, మార్చి 25 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి మేజర్ గ్రామపంచాయతీ పశువుల సంత బహిరంగ వేలం రికార్డు స్థాయిలో పలికింది. బుధవారం గ్రామపంచాయతీ ఆవరణంలో ఇన్చార్జ్ డిపిఓ శంకర్ నాయక్ సమక్షంలో పశువుల సంత బహిరంగ వేలం నిర్వహించారు. కొండమల్లేపల్లి పశువుల సంత బహిరంగ వేలంలో 25 మంది సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ఇంచార్జ్ డిపిఓ శంకర్ నాయక్ బహిరంగ వేలం నియమ నిబంధనలు వివరించి వేలంలో పాల్గొన్న 25 మందికి సంబంధిత అధికారులు, గ్రామపంచాయతీ పాలకవర్గం సమక్షంలో కొండమల్లేపల్లి పశువుల సంత సర్కారీ వేలంపాట ఒక కోటి 26 లక్షల 60 వేల 43 రూపాయలను మద్దతు ధర ప్రకటించారు. అనంతరం వేలంలో పాల్గొన్న 25 మంది హోరా హోరిగా సంతను కైవసం చేసుకునేందుకు వేలం పాట పాడారు. అంచనాలకు మించి వేలంపాట ధర పెరుగుతుండడంతో అధికారులు నెవ్వర పోయారు 25 మందిలో ముఖ్యంగా వర్కాల భాస్కర్ రెడ్డి కల్వకుర్తి, బొమ్ము తిరుపతయ్య కాచరాజుపల్లి, జాల సైదులు నార్కట్పల్లి, కొమ్మగోని కృష్ణయ్య గౌడ్ తర్జికల్ నలుగురు మధ్య హోరాహోరీగా వేలంపాట కొనసాగింది. సుమారు రెండు గంటల పాటు వేలంపాట జరిగింది. చివరగా కల్వకుర్తి పట్టణానికి చెందిన వర్కాల భాస్కర్ రెడ్డి పశువుల సంతను బహిరంగ వేలంలో 3 కోట్ల 80 లక్షల ఒక వెయ్యి రూపాయలతో కొండమల్లేపల్లి సంతను దక్కించుకున్నాడు. బొమ్ము తిరుపతయ్య 3 కోట్ల 80 లక్షలతో రెండవ స్థానంలో ఉన్నాడు. బహిరంగ వేలం పాటలో కొండమల్లేపల్లి పశువుల సంతను దక్కించుకున్న గుత్తేదారు వర్కాల భాస్కర్ రెడ్డి ఏప్రిల్ 1 2026 నుండి మార్చి 31 2027 వరకు అనగా ఒక సంవత్సరం పాటు పశువుల సంత నిర్వహణ నూతన గుత్తేదారు వర్కాల భాస్కర్ రెడ్డి ఆధీనంలో ఉంటుందని అధికారులు ప్రకటించారు. సంతను దక్కించుకున్న వర్కాల భాస్కర్ రెడ్డి 1/4 వంతు డబ్బులు ఏడు రోజులలో చెల్లించాల్సి ఉంటుంది. మిగిలిన రూపాయలు 9 నెలలకు సరిపడా కిస్తులలో డిసెంబర్ 31 2026 నాటికి పూర్తి అయ్యే విధంగా చెల్లించాలి. ముందస్తు సంతకం చేసిన 9 అడ్వాన్స్ చెక్కులు గ్రామపంచాయతీ కార్యదర్శి పేర ఇవ్వాలి. లేని యెడల 2 శాతం అపరాధ రుసుము వసూలు చేస్తారు. అనంతరం బహిరంగ వేలంలో పశువుల సంతను సొంతం చేసుకున్న గుత్తేదారు వర్కాల భాస్కర్ రెడ్డిని అధికారులు గ్రామపంచాయతీ పాలకవర్గం అభినందించి నియామక పత్రం అందించారు. పశువుల సంత వేలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ అజ్మీర రమేష్ ఆధ్వర్యంలో పటిష్ట పోలీస్ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నరేందర్, ఇంచార్జ్ ఎంపిడిఓ సుధీర్ కుమార్, మండల రెవెన్యూ ఆఫీసర్ శ్రీనివాస్, పంచాయతీ సెక్రటరీ దాకు నాయక్, సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ కొడిదాల పద్మ వెంకటయ్య, గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## 15,600 మినరల్ వాటర్ బాటిల్స్ వితరణ చారుగుళ్ల శ్రీనివాస్, దాతల సహకారంతో..

**భద్రాచలం మార్చి 25 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :– శ్రీరామ నవమి, శ్రీరామ పట్టాభిషేకం పురస్కరించుకొని శ్రీరామ కార్యంలో భాగంగా అంతర్జాతీయ వాసవీ క్లబ్స్ వి106ఎ జిల్లా గవర్నర్, ఆర్య వైశ్య మహాసభ తక్షణ మాజీ అధ్యక్షులు చారుగుళ్ల శ్రీనివాస్, దాతల సహకారంతో శ్రీరాముని కళ్యాణానికి వచ్చే భక్తుల దాహార్తిని తీర్చేందుకు 15,600 మినరల్ వాటర్ బాటిల్స్ (500 మి లీ)ను భద్రాచలం అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విక్రాంత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా జిల్లా గవర్నర్ చారుగుళ్ల శ్రీనివాస్ గత 5 సంవత్సరాలుగా శ్రీరామ నవమి, ముక్కోటి ఏకాదశి సందర్భంగా అందిస్తున్న సేవలను ఎ ఎస్ పి కి వివరించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ వాసవి క్లబ్స్ చేస్తున్న సేవలను తెలుసుకుని సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సి బి నాగరాజు, జిల్లా క్యాబినెట్ కార్యదర్శి అడ్మినిస్ట్రేషన్ చింతల వినోద్ కుమార్, క్యాబినెట్ కోశాధికారి ఉడతా నగేష్ కుమార్, రీజియన్ చైర్ పర్సన్ బండారు కృష్ణయ్య లు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి యాభై వేల రూపాయల విరాళం ప్రకటించిన పాండు రంగా రెడ్డి



**హాలియా, మార్చి 25 జనంసాక్షి:** నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని అనుముల మండలం అనుములవారి గూడెం గ్రామంలో నిర్మాణంలో ఉన్న శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయానికి బుసిరెడ్డి ఫౌండేషన్ అధ్యక్షుడు పాండు రంగా రెడ్డి యాభై వేల రూపాయల విరాళం ప్రకటించారు.ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు హైదరాబాద్లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఆలయ నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన పాండన్న తన వంతుగా యాభై వేల రూపాయలు అందజేస్తానని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో హాలియా మార్కెట్ నిర్వాహకులు గొర్ల ఈదయ్య, మారం శ్రీనివాసరెడ్డి, సంద్ర వెంకటయ్య, రావుల లింగయ్య యాదవ్, రావుల సాలయ్య యాదవ్, రావుల వెంకటేశ్వర్లు యాదవ్ తదితరులు, అనుముల గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆధునిక డిజిటల్ ప్రపంచంలో కంప్యూటర్ సైన్స్ వెన్నెముక వంటిది

## డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రాహత్ ఖానం




**రామన్నపేట, మార్చి 25 (జనంసాక్షి):** ఆధునిక డిజిటల్ ప్రపంచంలో కంప్యూటర్ సైన్స్ వెన్నెముక వంటిది అని డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం అన్నారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగం అండ్ టి ఎస్ కే సి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమెన్ అండ్ ఎఐ కోర్స్ పూర్తి చేసిన విద్యార్థులకు బుధవారం సర్టిఫికెట్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో కంప్యూటర్ సైన్స్ ప్రాధాన్యత ఎంతో ఉన్నదని, ఉపాధి కల్పనలో కంప్యూటర్ కోర్స్ ఎంతో ఉపయోగపడుతున్నదని, కంప్యూటర్ రానివారు ఎంత విద్యావంతులైన నిరక్షరాస్యులుగానే పరిగణించాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. కంప్యూటర్ సైన్స్ విభాగం అధ్యక్షులు బి. అమర్ మాట్లాడుతూ వారం రోజుల శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెస్, ఎక్సెల్, డాటా ఎనలిటిక్స్, పవర్ బిఐ,పైథాన్ మొదలగు అంశాల పట్ల చక్కని శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి. వెంకటేశ్వరరావు, ఐక్యుఎ సి కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మీ నీలిమ, కంప్యూటర్ కోర్స్ శిక్షకులు జి. సంజీవులు, అధ్యాపకులు డాక్టర్ జి. సునీత డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, డాక్టర్ సిహెచ్. వెంకట్ గౌడ్, ఎం. అనిత, డాక్టర్ డి. కిషన్, డాక్టర్ ఎం. రవీందర్ రావు, డాక్టర్ రాచమళ్ళ శ్రీను, నరేష్, రాధిక, ఆంజనేయులు, రవి తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## వినియోగదారుల మన్ననలు పొందాలి



సూర్యాపేట (జనంసాక్షి): వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందించి వారి మన్ననలను పొందాలని పట్టణ ప్రముఖులు శంకరాచారి అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ సమీపంలో శ్రీ అని మొబైల్స్ నుతయన ప్రారంభించి మాట్లాడారు.యువత స్వశక్తితో ఆర్థికంగా ఎదిగి ఆదర్శంగా నిలవాలని అన్నారు.యువత ప్రైవేట్ రంగాల్లో అందివస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ, మరింత మందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నిద్ర సంపత్ నాయుడు, నిర్వాహకులు బి.సురేష్, అజయ్, నరేష్, శ్రీకాంత్, మధు, వీరేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కిడ్స్ ఫెస్ట్ వేడుకలు నిర్వహించిన రాహుల్ విజ్ఞాన్ విద్యాలయ యాజమాన్యం

## ప్రత్యేక ఆకర్షణగా చిన్నారుల శ్రీరామ పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమం

**చర్ల, మార్చి 25,జనంసాక్షి న్యూస్ ప్రతినిధి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలోని రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం వ్యవస్థాపకులు డాక్టర్ డి.ఎన్. కుమార్,డాక్టర్ ప్రతిభ గార్ల కుమారుడు,స్వర్గీయ రాహుల్ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం రాహుల్ విజ్ఞాన్ విద్యాలయ ప్రాంగణంలోని కళాభవన్ లో కిడ్స్ ఫెస్ట్ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వర్మ రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్.ఐ.నర్సిరెడ్డి, మండల విద్యాశాఖ అధికారి (ఓఘా) పరిటాల వెంకట రమణ విచ్చేశారు. ముందుగా స్వర్గీయ రాహుల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించిన అనంతరం, జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ విద్యార్థుల్లోని సృజనా త్మకతను వెలికి తీయడంలో ఇలాంటి కిడ్స్ ఫెస్ట్ వంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతా యని, చదువుతో పాటు కళలు, క్రీడల్లో కూడా విద్యార్థు లు రాణించాలని పిలుపు నిచ్చారు. శ్రీరామ పట్టాభిషేక మహోత్సవాన్ని రాహుల్ చిన్నారుల చేత దృశ్య కావ్యంగా చూపించటం జరిగింది. ఈ దృశ్య కావ్యాన్ని అద్భుతంగా అభినయించిన చిన్నా రులు పలువురు నుండి ప్రశంసలు అందుకున్నా రు. ఏజెన్సీ ప్రాంతంలో గత 25 సంవత్సరాలుగా విద్యా రంగంలో సేవలు అందిస్తున్న డి.ఎన్. కుమార్, ప్రతిభ గార్లను కార్యక్రమానికి విచ్చేసిన పలువురు అభినందనలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో ప్రముఖులు చింతూరి వెంకట రావు, గుమ్మడి భారతి,కొసరాజు శ్రీపొ,హరి చరణ్, పాత్రి కేయులు, ఉపాధ్యాయులు ఎం.వి. ఎల్. నరసింహ రావు,గురజాల రామారావు, బోసు బాబు, క్రాంతి కుమార్,ఉస్మాన్, సునీత,శ్రీధర్ బాబు,ఆనంద్ సునీత,రమ, జ్యోతి,చైతన్య,ప్రీ ప్రైమరీ ఉపాధ్యా యులు మీసాల మాధురి, లావణ్య, మౌనిక, శిరీషతో పాటు పాఠశాల ఉపా ధ్యాయినీ, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మధిర వ్యవసాయ మార్కెట్ రెగ్యులర్ మార్కెట్ గా

# కొనసాగిపోతుంది

ఏఎంసి చైర్మన్ బండారు నరసింహ రావు



**మధిర, మార్చి 25 (జనంసాక్షి):**
వ్యవసాయ మార్కెట్ కమిటీ, మధిర మార్కెట్ యార్డులో క్రయ విక్రయాలు ప్రతి రోజు జరిగే విధముగా ప్రభుత్వం ఉత్తర్వులు అనుసరించి మార్కెట్ కమిటీ పాలక వర్గము జిల్లా మార్కెటింగ్ అధికారి నిర్ణయించినట్లు మధిర ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు తెలిపారు. బుధవారం స్థానిక మార్కెట్ యార్డ్ నందు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఔత్సాహికులు కమిషన్ ఏజెంట్ లైసెన్సు కోసం మార్కెట్ కమిటీ కార్యలయములో కార్యదర్శి ని సంప్రదించి వారి ధరఖాస్తును సమస్త మిర్చి వ్యాపారులు వ్యవసాయ మార్కెట్ కమిటీ లైసెన్సు లేని వారు తేదీ 30-04-2026 గడువు లోగా ఇవ్వాలని తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి, వ్యవసాయ శాఖ కార్యదర్శి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి కౌన్సిలర్ రూ.5,000 సాయం



**భూదాన్ పోచంపల్లి, మార్చి 25 (జనంసాక్షి):**
ముస్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్ కు చెందిన కొండమడుగు పెద్ద లక్ష్మయ్య ఇటీవల మరణించారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక కౌన్సిలర్ కొండమడుగు ఎల్లస్వామి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ 2వ వార్డు అధ్యక్షుడు ఇట్టామోని మహేష్, కొండమడుగు శ్రీకాంత్, బండారు వినోద్ రెడ్డి, మిసాల స్వామి, కొండమడుగు చంద్రయ్య, రామచంద్రం, పోషయ్య, పోతాగళ్ల మల్లయ్య, కొండమడుగు సత్తయ్య, మల్లయ్య, యువజన నాయకుడు కొండమడుగు భాను తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**దేవరకొండ, మార్చి 25(జనం సాక్షి )**
దేవరకొండ న్యాయవాదుల అసోసియేషన్ 2026- 2027 నూతన కార్యవర్గాన్ని బుధవారం న్యాయవాదులు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. నూతన అధ్యక్షునిగా (మూడో సారి అధ్యక్షుడిగా) సన్నాయిల ఉమామహేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా వనం జగదీశ్వర్, కోశాధికారి ఈడం రవికుమార్, ఉపాధ్యక్షులుగా ఎల్ . కే దుర్గ, వీ.శ్రీనివాస్ సహాయ కార్యదర్శులు చిలువేరు పుష్పలత, ఎం యాదయ్య, కల్చరల్ కార్యదర్శి శంకర్, మరియు ఇతర సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు గాజుల ఆంజనేయులు, లోహిత్ రెడ్డి, శౌకత్ అలీ, ఇంద్రవరప్రసాద్, ముస్తాక్ అహ్మద్, మరియు ఎలక్షన్ అధికారి రియాజుద్దీన్ పాల్గొని నూతన కమిటీ అభివృద్ధి కొరకు పనిచేయాలని కోరుతూ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.



2026 -27 జన గణన కోసం నిబంధనల ప్రకారం

# సిబ్బందిని నియమించాలి

**మధిర, మార్చి 25 (జనంసాక్షి):**
2026-27 సంవత్సరంలో దేశవ్యాప్తంగా జరగనున్న జనగణనలో ప్రభుత్వ నిబంధనలను అనుసరించి అన్ని పాఠశాలలను, ఉపాధ్యాయుల సీనియారిటీని ప్రాతిపదికను తీసుకొని ఎన్యుమరేటర్లు సూపర్వైజర్ల నియామకం జరిగే విధంగా చూడాలని టీఎస్ యుటిఎఫ్ నాయకులు కోరారు.దేశవ్యాప్తంగా జరిగే జనగణనలో మధిర మండలంలో ఉన్న వికలాంగులు, బాలింతలు, గర్భిణీ స్త్రీలను ఇతర అనారోగ్య సమస్యలు ఉన్న వారిని జనగణన నుండి మినహాయింపు ఇవ్వాలని మధిర మండల తహసిల్దార్ ఆర్. రాంబాబు కి, మండల విద్యాశాఖ అధికారి సి. హెచ్. మురళీమోహన్ రావుకి తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పక్షాన వినతిపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి, ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ ఏ వినోద్ రావు, మధిర మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బండారు నాగరాజు, ఇ వీరయ్య, ట్రెజరర్ బి.చెన్నయ్య,ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ మల్లా రాజు, మండల కార్యదర్శి, పి.బాజీ ఖాన్,డి. మహేంద్ర కుమార్ తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరు భక్తిభావాన్ని పెంపొందించుకోవాలి



**సూర్యాపేట(జనంసాక్షి) :**
ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో గల శ్రీరామలింగేశ్వర త్రిశక్తి సహిత అయ్యప్ప ఆంజనేయ స్వామి వారి దేవాలయ ప్రధాన అర్చకులు రెంటాల సతీష్ కుమార్ శర్మ అన్నారు. బుధవారం ఆ దేవాలయంలో యామా వర్షిత ఆధ్వర్యంలో యామా సుధాకర్ అరుణ దంపతులు అయ్యప్ప స్వామి వారికి ఘనంగా అభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యామా సుధాకర్ అరుణల కుమార్తె వర్షిత తనకు వచ్చిన ఉద్యోగంలో మొదటి శాలరీతో దేవాలయంలోని అయ్యప్ప స్వామి వారికి అభిషేక పీఠం, పరమశివునికి నిత్య మకరతోరణం, వార్షిక మకరతోరణమును అందజేసినట్లు తెలిపారు.ఉగాది పండుగ తర్వాత వచ్చిన మొదటి బుధవారం సందర్భంగా వర్షిత తన తల్లిదండ్రులతో కలిసి అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు,అభిషేకం నిర్వహించినట్లు తెలిపారు. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత, ఉత్సాహం లభిస్తాయని అన్నారు.వర్షిత, శశాంక్ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ అనంతుల గణేష్,అనంతుల సూర్య నారాయణ, అనంతుల దుర్గాప్రసాద్,అనంతల శ్రీనివాస్, అనంతుల యుగేందర్, అర్చకులు దుర్గాప్రసాద్ శర్మ, సిబ్బంది వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతతో పనులు పూర్తి చేస్తాం: సర్పంచ్ పెద్ది కృపాకర్

గారకుంటపాలెంలో ఘనంగా సిసి రోడ్డు పనుల శంకుస్థాపన

రూ. 5 లక్షల ఎన్ఆర్జిఎస్ నిధులతో అభివృద్ధి పనులు

**మాడుగులపల్లి,మార్చి 25 ( జనం సాక్షి):**
మండల పరిధిలోని గారకుంటపాలెం గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. బుధవారం గ్రామ సర్పంచ్ పెద్ది కృపాకర్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం నిధుల నుండి కేటాయించిన 5 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు భూమి పూజ చేసి, శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెద్ది కృపాకర్ మాట్లాడుతూ గ్రామ ప్రజల సౌకర్యార్థం, రవాణా ఇబ్బందులు తొలగించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకుంటూ, ఎక్కడా నాణ్యత విషయంలో రాజీ పడకుండా ఈ రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జొన్నలగడ్డ లక్ష్మారెడ్డి,వార్డు సభ్యులు మసి ముక్కు మాధవి యాదగిరి, మసుముక్కు లక్ష్మణ్, సల్ల మాధవి గణేష్, జొన్నలగడ్డ అఖిల్ రెడ్డి, చింతపల్లి నాగమ్మ, మామిడి ఎల్లమ్మ గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు. రోడ్డు నిర్మాణం ప్రారంభం కావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.









## శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ కరపత్రం ఆవిష్కరణ

**చింతపల్లి, మార్చి 25(జనంసాక్షి)**
చింతపల్లి మండలం గోడుకొండ్ల మాల్ వెంకటేశ్వర నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించనున్న వేడుకలకు సంబంధించిన కరపత్రాలను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని దేవరకొండ ఎమ్మెల్యే నేనవాత్ బాలు నాయక్ తమ చేతులమీదుగా విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాలలో సాంప్రదాయ పండుగలను ఘనంగా నిర్వహించడం ద్వారా ఆధ్యాత్మికత పెంపొందడమే కాకుండా సమాజంలో ఐక్యత కూడా బలపడుతుందని తెలిపారు. శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ మాట్లాడుతూ, ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు గ్రామ అభివృద్ధికి, యువతలో సంస్కృతి పరిరక్షణకు దోహదపడతాయని పేర్కొన్నారు.అలాగే శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ అల్వాల జంగయ్య గౌడ్, ప్రముఖులు మాస భాస్కర్, మద్దెల కృష్ణ పాల్గొని కార్యక్రమానికి తమ మద్దతు తెలిపారు. ధర్మకర్తలుగా ఇడుకుల రాము, సూరిగి వెంకటయ్య, కడారి జంగయ్య, గ్యారా యాదయ్య వున్నారు.

## పశువుల సంతను సొంతం చేసుకున్న వర్కాల భాస్కర్ రెడ్డి



**కొండమల్లేపల్లి, మార్చి 25 (జనంసాక్షి):**
కొండమల్లేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం ఇన్చార్జ్ డిపిఓ శంకర్ నాయక్ సమక్షంలో పశువుల సంత వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాటలో 25 మంది సభ్యులు పాల్గొన్నారు. 25 మంది సభ్యుల సమక్షంలో వేలంపాట హోరాహోరీగా కొనసాగింది. ఒకరిని మించి ఒకరు తగ్గకుండా సుమారు రెండు గంటల పాటు వేలంపాట జరిగింది. చివరగా కొండమల్లేపల్లి పశువుల సంతను 3 కోట్ల 80 లక్షల ఒకవేయి రూపాయలతో కల్వకుర్తి పట్టణ కేంద్రానికి చెందిన వర్కాల భాస్కర్ రెడ్డి సంతను సొంతం చేసుకున్నారు. అనంతరం అధికారుల సమక్షంలో పశువుల సంతను సొంతం చేసుకున్న నియామక పత్రం అందించి శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. ఏప్రిల్ మొదటి వారం నుండి ఒక సంవత్సరం పాటు నూతన గుత్తేదారు వర్కాల భాస్కర్ రెడ్డి ఆధీనంలో పశువుల సంత నిర్వాహన ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన గుత్తేదారు వర్కాల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కొండమల్లేపల్లి పశువుల సంతను సొంతం చేసుకున్నందుకు సంతోషం వ్యక్తం చేస్తూ గ్రామపంచాయతీ నియమ నిబంధనలను పాటిస్తూ సంతకు వచ్చే రైతుల మనోభావాలను గుర్తిస్తూ సంత నిర్వహణ కొనసాగిస్తానని తెలిపారు.

# మున్సిపల్ సమావేశం తక్షణమే నిర్వహించాలి



**భువనగిరి టౌన్, మార్చి 25(జనంసాక్షి)**
యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బీఆర్ఎస్ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో కౌన్సిలర్లు, నాయకులు కలిసి పలు సమస్యలపై అధికారులకు వినతి పత్రం సమర్పించారు. మున్సిపల్ ఎన్నికలు ముగిసి 45 రోజులు గడిచినా ఇప్పటివరకు మున్సిపల్ సమావేశం ఏర్పాటు చేయకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు తమ తమ వార్డుల సమస్యలను అధికారికంగా సమావేశంలో ప్రస్తావించి పరిష్కార మార్గాలు కనుగొనాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వెంటనే మున్సిపల్ సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే భువనగిరి పట్టణంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన రుణాల విషయంలో అవకతవకలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. కొంతమంది బ్యాంకు సిబ్బంది, మెప్మా అధికారులు, ఆర్పీలు కలిసి రుణాలను దుర్వినియోగం చేశారని పేర్కొంటూ సమగ్ర విచారణ జరిపి బాధిత మహిళలకు న్యాయం చేయాలని కోరారు.జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో కార్యాలయ అధికారి (ఏఓ)కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఏ.వి. కిరణ్ కుమార్, కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు చెన్న స్వాతి మహేష్, నాకోటి నగేష్, ఛీమల రాజు, ఏలే భువనేశ్వరి శివ, తాడూరు బిక్షపతి, తాడెం రాజశేఖర్, నువ్వుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి హయాంలో జిపి ఆదాయం రెట్టింపు



**కొండమల్లేపల్లి, మార్చి 25 (జనంసాక్షి):**
తనకు జన్మనిచ్చి అండనిచ్చిన సొంత గ్రామమైన కొండమల్లేపల్లి గ్రామపంచాయతీని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తానని సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన హామీని అక్షరాల నిలబెట్టుకున్నారు. సర్పంచుగా గెలిచిన మూడు నెలల్లోనే నూతన పాలకవర్గం కొన్ని అనుమానాలతో సహకరించకపోయినా అపనిందలు మోపినా మొక్కవోని దీక్షతో గ్రామ పంచాయతీ అభివృద్ధే లక్ష్యంగా ముందస్తు ప్రణాళికలతో గ్రామపంచాయతీ ఆదాయం పెంచే ఏకైక వనరైన పశువుల సంతను పాత గుత్తేదారుకు దక్కకుండా ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకొని పశువుల సంతను బహిరంగ వేలం నిర్వహించారు. రాజకీయంగా, వ్యక్తిగతంగా ఎన్ని ఒత్తిళ్లు వచ్చిన తలొగ్గకుండా పాత సాంప్రదాయాన్ని పాతరేస్తూ కొత్త ఆర్థిక వనరులను సృష్టించారు. పశువుల సంత బహిరంగ వేలం నిర్వహిస్తే ఆదాయం మరింత పెరుగుతుందనే ముందస్తు ప్రణాళికతో ఎవరు ఊహించని విధంగా పశువుల సంత బహిరంగ వేలం నిర్వహించారు. సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి అంచనాలకు తగ్గట్టుగానే సంత కొత్త గుత్తేదారు వర్కాల భాస్కర్ రెడ్డి 3 కోట్ల 80 లక్షల 1 వెయ్యి రికార్డు ధరతో సంతను సొంతం చేసుకున్నారు. పాత వాటితో పోలిస్తే గ్రామ పంచాయతీ ఆదాయం మూడు రేట్లు మరింత పెరిగింది. ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా వాటన్నిటిని అధిగమిస్తూ పంచాయతీ రాజ్ చట్టం నియమ నిబంధనలను అనుసరిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులను జారీ చేస్తూ తెలంగాణలోనే కొండమల్లేపల్లి పశువుల సంత వేలం పాటలో మరింత రెట్టింపు ఆదాయాన్ని పెంచారు. దీంతో కొండమల్లేపల్లి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ గ్రామపంచాయతీ ఆదాయం పెరగడంతో గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డిని అభినందించారు.

# పెన్షనర్లకు తీవ్ర నష్టం కలిగించే పెన్షన్ వ్యాలిడిషన్ చట్టాన్ని రద్దు చేయాలి

## పెన్షనర్ల సంఘం మండల అధ్యక్షుడు పాలవరపు సంతోష్



**తుంగతుర్తి మార్చి 25 (జనంసాక్షి)**
కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లకు తీవ్ర నష్టాన్ని కలిగించే పెన్షన్ వ్యాలిడేషన్ చట్టం 2025 తక్షణమే రద్దు చేయాలని పెన్షనర్ల సంఘం మండల అధ్యక్షులు పాలవరపు సంతోష్ అన్నారు, బుధవారం పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షనర్లకు తీవ్ర నష్టాన్ని కలిగించే పెన్షన్ వ్యాలిడిషన్ చట్టం-2025ను కేంద్రం తక్షణమే రద్దు చేయాలన్నారు ఈ పెన్షన్ విధానంతో పెన్షనర్లకు తీవ్ర నష్టం కలుగుతుందని అన్నారు. జనవరి ఒకటి 2026 కంటే ముందు ఉద్యోగ విరమణ పొందిన వారిని, ఆ తర్వాత విరమణ పొందిన పెన్షనర్లను వేర్వేరుగా విభజించి వేతన సవరణ సంఘం సిఫారసుల ప్రయోజనాలు ఉంటాయని చెప్పడం అనేక అనుమానాలకు దారితీస్తుందన్నారు. కేంద్రం ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలన్నరు. ప్రభుత్వ ఉద్యోగులు పదవి విరమణ అనంతరం పొందే పెన్షన్ వారి జీవిత భద్రతకు గౌరవానికి ఆధారంగా ఉంటుందని అన్నారు, ఇది కేవలం ఒక ఆర్థిక లావాదేవీ మాత్రమే కాదని ప్రభుత్వ సేవకు అంకితమైన జీవితానికి ప్రత్యేక గుర్తింపు అని అన్నారు, పెన్షన్ వ్యవస్థలో తీసుకొస్తున్న మార్పుల వల్ల పెన్షన్ ఉద్యోగులలో గందరగోళాన్ని ఆందోళనను కలిగిస్తున్నాయని అన్నారు, పెండింగ్ డీఏల బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తాసిల్దార్ దయానందం కు అందజేశారు ,ఈ ధర్నాకు మండల విశ్రాంతి ఉద్యోగులు తాళ్ల పెల్లి యాదగిరి, కాసం మల్లయ్య, సుధాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, దాసు, ఎండి జాన్, పాలకుర్తి ఎల్లయ్య, ఇంద్రసేనారెడ్డి, లక్ష్మారెడ్డి, గునిగంటి సోమయ్య, ఉపేందర్, శ్రీరాములు, మాధవరావు, పులుసు పుల్లయ్య, పురుషోత్తం, మౌలానా, లలిత, తోపాటు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సీతయ్య, రమేష్ గౌడ్ సంఘీభావం తెలిపారు.

# చైతన్య కళాశాలలో ఘనంగా శ్రీ చైతన్యోత్సవ్







**ఖమ్మం రూరల్,మార్చి 25(జనంసాక్షి):**
మండలం లోని స్థానిక పాన్నేకల్ శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ లో "శ్రీ చైతన్యోత్సవ్ 2026" కార్యక్రమం "కలర్స్ ఆఫ్ ఇన్నోవేషన్ ? కలర్స్ ఆఫ్ సెలబ్రేషన్" అనే థీమ్‌తో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కలర్స్ ఆఫ్ ఇన్నోవేషన్ కార్యక్రమంలో జేఎన్టీయూ డైరెక్టర్ వెంకటేశ్వర రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను అభినందించారు. విద్యార్థుల చదువులో రీసెర్చ్ అనేది కీలక భాగమని, దేశ విదేశాల్లో విద్యార్థులు సామాజిక స్పృహతో పరిశోధనలు చేస్తున్నారని తెలిపారు. శ్రీ చైతన్య విద్యార్థులు కూడా సమాజానికి అవసర మైన అంశాలపై పరిశోధనలు చేయాలని, దానిని తమ బాధ్యతగా భావించాలని సూచించారు. ఈ ఉత్సవంలో భాగంగా నిర్వహించిన సామాజిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బ్లడ్ డొనేషన్, అనాధాశ్రమాల సందర్శన వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందిస్తున్నాయని పేర్కొన్నారు. మెకానికల్ విభాగం విద్యార్థులు రూపొందించిన ఎలక్ట్రిక్ కార్, ఈసీఈ విద్యార్థుల రాడార్ ప్రాజెక్ట్, ఎలక్ట్రికల్ విద్యార్థుల సోలార్ ప్రాజెక్ట్, కంప్యూటర్ సైన్స్ విద్యార్థుల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ ప్రాజెక్టులు విశేషంగా ఆకట్టుకున్నాయని అన్నారు. కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యపై శ్రద్ధతో పాటు సమాజంపై బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. నూతన ఆవిష్కరణలు సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని తెలిపారు. బీటెక్, ఎంబీఏ, డిప్లొమా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రాజెక్ట్ ఎక్స్‌పో, పోస్టర్ ప్రెజెంటేషన్, క్విజ్, సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచినట్లు, ఇలాంటి కార్యక్రమాలు ముఖ్యంగా డిప్లొమా విద్యార్థులకు ప్రేరణనిస్తాయని అన్నారు.కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. సాయి గీతిక మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానంలో నైపుణ్యం సాధించడానికి అవసరమైన మెలకువ లను వివరించారు.డైరెక్టర్ శ్రీ విద్య మాట్లాడుతూ ఉత్సవంలో నిర్వహించిన కార్యక్రమాలను వివరించి, విద్యార్థుల ప్రతిభను వెలికితీసే వేదికగా ఈ కార్యక్రమం నిలిచిందన్నారు. గురువారం నిర్వహించే కలర్స్ ఆఫ్ సెలబ్రేషన్ కార్యక్రమంలో ప్రముఖ గాయకుడు హేమచందర్ తన బృందంతో లైవ్ మ్యూజిక్ ప్రదర్శన ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్ డా. రావు తేజ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. లక్ష్మీనారాయణ అకాడమిక్ డీన్ డా. సుదర్శన్, ఏఓ వైశాలి, ట్రైనింగ్,ప్లేస్మెంట్ ఆఫీసర్ రాజేష్, డిప్లొమా ఇంచార్జ్ కృష్ణప్రసాద్, విభాగాధిపతులు డా. జ్యోతి, డా. ప్రణతి, డా. చార్యులు, శ్రీకుమార్ తదితరులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్‌పై ఆకస్మిక తనిఖీ

## పౌష్టికాహారం, పరిశుభ్రతపై డీఎంహెచ్ఓ సూచనలు



**భువనగిరి టౌన్ , మార్చి 25 (జనంసాక్షి)**
భువనగిరి మండలం పట్టణ శివారులో ఉన్న తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలను జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. ఎం. మనోహర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంటగది, స్టోర్ రూమ్, బోధనశాలలను పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడి వారి ఆరోగ్యం, ఆహారం, వసతులపై వివరాలు తెలుసుకున్నారు.విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఆయన, హాస్టల్‌లోని పిల్లలకు పౌష్టికాహారంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత ఎంతో ముఖ్యమని సూచించారు. అలాగే విద్యార్థులకు ఆరోగ్య విద్యపై అవగాహన కల్పించారు.పరీక్షల సమయంలో విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉండేందుకు 'టెలి మానస్' సేవలను వినియోగించుకోవాలని సిబ్బందికి సూచించారు. పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, అవసరమైన అన్ని వైద్య పరీక్షలు సమయానికి నిర్వహించాలని వైద్య సిబ్బందిని కోరారు.ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ యాకయ్య, వార్డెన్ మాజాయిద్దీన్, పల్లె దవాఖాన వైద్యుడు డా. మురళీమోహన్, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పశువుల సంత వేలం పాటలో గిరిజనేతరుల ప్రమేయం ఎందుకు

## ఇరప రాజు ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్



**చర్ల, 25 మర్చి, జనంసాక్షి ప్రతినిధి :** చర్ల మండలంలో అత్యధిక ఆదాయం ఉన్న పశువుల సంతను నీరుగార్చే ప్రయత్నం జరుగుతోందని ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ ఇరప.రాజు ఆరోపించారు. ఇందులో భాగంగా బుధవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు.పశువుల సంత పాట సమయం రాగానే అర్హతలేని గిరిజనేతరులు అమాయకులైన ఆదివాసీలను బీనామిలుగా వాడుకోని లక్షలాది రూపాయలు దండుకుంటున్నారని ఆరోపించారు. ఇప్పటికే ఆదివాసీ చట్టాలను అతిక్రమించి భూ బదలాయింపులు,బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నారని విమర్శించారు.చర్యలు తీసుకోవాల్సిన అధికారుల నిర్లక్ష్యం మూలంగానే ఆదివాసీ చట్టాలు నీరుగారుతున్నాయని మండిపడ్డారు.ఐదు లక్షలు ఉన్న పశువుల సంత వేలం పాటను ఆదివాసీలు పాల్గొనకుండా యాభై లక్షలు చేశారని అంత డబ్బు ఆదివాసీ ప్రజల దగ్గర ఎక్కడ ఉందని ప్రశ్నించారు.పశువుల సంతను నీరుగార్చే కుట్రలో భాగంగానే ఇది జరిగిందని ఆరోపించారు.వేలం పాటకు ఐటిడిఏ పీఓ, జిల్లా పంచాయతీ అధికారి హాజరు కావాలని దాదాపు (50 లక్షలు)అరకోటి రూపాయలు పలికే పశువుల సంత వేలం పాటలో భద్రాచలం ఐటిడిఏ పీఓ, జిల్లా పంచాయతీ అధికారి పాల్గొనాలని డిమాండ్ చేశారు.ఇక్కడి అధికారులు గిరిజనేతరులతో కుమ్మక్కై అసలైన ఆదివాసీలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు.ఉన్నత అధికారులు పశువుల సంతలో పాల్గొన్నప్పుడే ఎవరికి లబ్ధి చేకూరుతుందో తెలుస్తోందని అన్నారు.



# మతిస్థిమితం లేని వ్యక్తికి అన్నం ఫౌండేషన్ అండ

**ఖమ్మం, (జనంసాక్షి) :** ఖమ్మం నగర పరిధిలోని వి. వెంకటాయపాలెం వందనం రోడ్‌లో గత కొంతకాలంగా సంచరిస్తున్న సుమారు 35 సంవత్సరాల వయస్సు గల గుర్తుతెలియని మతిస్థిమితం లేని వ్యక్తి గురించి స్థానికులు అందించిన సమాచారంతో ఖమ్మానికి చెందిన అన్నం ఫౌండేషన్ స్పందించింది. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న ఫౌండేషన్ ప్రతినిధులు ఆ వ్యక్తిని విచారించగా, అతను ఏ ప్రశ్నకూ సమాధానం ఇవ్వలేని స్థితిలో ఉన్నాడు. అతడి వద్ద ఎలాంటి ఆధారాలు కూడా లభించలేదు. అతని పేరు, స్వస్థలం, జిల్లా లేదా రాష్ట్రం గురించి ఎలాంటి వివరాలు తెలియరాలేదు. ఈ నేపథ్యంలో ఆ వ్యక్తిని అన్నం ఫౌండేషన్ కార్యాలయానికి తరలించారు. ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సిబ్బంది అతనికి సపరియలు చేసి, ఆహారం అందించారు. అతని ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరచడంతో పాటు, అతని కుటుంబ సభ్యుల ఆచూకీ కనుగొని వారికే అప్పగించేందుకు చర్యలు చేపడతామని ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోచంపల్లిని ప్రత్యేక నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలి

## కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారు ప్రకాష్ రెడ్డి



**భూదాన్ పోచంపల్లి, మార్చి 25 (జనంసాక్షి):** త్వరలో జరగనున్న నియోజకవర్గాల పునర్విభజన నేపథ్యంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పోచంపల్లిని ప్రత్యేక నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారు ప్రకాష్ రెడ్డి కోరారు. యునెస్కో అవార్డు పొందిన పోచంపల్లిని నియోజకవర్గంగా ప్రకటిస్తే, ఈ ప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు.



# విద్యార్థి యువత భగత్ సింగ్ మార్గంలో

# ముందుకు రావాలి

**ఖమ్మం, (జనంసాక్షి) :** దేశంలో పెరుగుతున్న మతోన్మాద, ఫాసిస్టు విధానాలు మరియు అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న సామ్రాజ్యవాద యుద్ధోన్మాద చర్యలకు వ్యతిరేకంగా విద్యార్థి, యువత ఉద్యమించాలని పీడీఎస్‌యూ, పీవైఎల్ జిల్లా కార్యదర్శులు జక్కుల భారత్, వంగూరి వెంకటేష్ పిలుపునిచ్చారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ), పీవైఎల్, పీఓడబ్ల్యూ, టీయూసీఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారత జాతీయోద్యమ వీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతి స్మారక వారోత్సవాల సందర్భంగా ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో ప్రత్యేక ఫోటో గ్యాలరీ ఏర్పాటు చేశారు. వీరుల చరిత్రను ప్రతిబింబించే చిత్రాలతో అలంకరించిన ఈ గ్యాలరీకి వాకర్స్, ప్రజలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ, బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల పోరాట స్ఫూర్తి నేటి యువతకు మార్గదర్శకమని పేర్కొన్నారు. భగత్ సింగ్ పేరుతో కొందరు మతోన్మాద శక్తులు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని, ఆయన సోషలిస్టు ఆశయాలను ముందుకు తీసుకెళ్లేవారే నిజమైన వారసులని స్పష్టం చేశారు. ప్రపంచ దేశాలపై సామ్రాజ్యవాద దోపిడీ విధానాలను ఎదుర్కోవడానికి యువత ముందుకు రావాలని కోరారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల ఆశయాల సాధన కోసం కుల, మత, ఆర్థిక అసమానతలు లేని సమానత్వ సమాజ నిర్మాణానికి విద్యార్థి, యువత పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తిప్పరపు లక్ష్మణ్, టీయూసీఐ జిల్లా నాయకులు పూలయ్య, పీఓడబ్ల్యూ రాష్ట్ర నాయకులు ఝాన్సీ, పీడీఎస్‌యూ నాయకులు స్టాలిన్, శ్రవణ్, పీవైఎల్ నాయకులు శివ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

**వలిగొండ, మార్చి 25( జనంసాక్షి)** మండలానికి చెందిన తోట లక్ష్మమ్మ గత కొంతకాలంగా రెండు కిడ్నీల సమస్యతో తీవ్రంగా బాధపడుతున్నారు. వారికి ఏ జే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పది వేల రూపాయలు ఆర్థిక సహాయం బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి , బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# శిక్షణ పొందినవిద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ




**వలిగొండ, మార్చ్ 25 (జనంసాక్షి)** మండల పరిధిలోని లోతుకుంట గ్రామంలోని ఆదర్శ పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు దసరా సెలవుల సందర్భంగా వృత్తి విద్య సమగ్ర శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా మీడియా అండ్ ఎంటర్టైన్మెంట్ , బ్యూటీ అండ్ వెల్నెస్ అంశాలపై శిక్షణ అందించబడింది.వృత్తి విద్య శిక్షణ కోర్సులో భాగంగా పది రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహించబడినట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రాయాసున్నిసా బేగం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు సంబంధిత సర్టిఫికెట్లను ఆదర్శ పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్, అలాగే వృత్తి విద్య శిక్షణ ఉపాధ్యాయులు ప్రభాకర్ , అనిత అందజేశారు.

# ముందస్తు అరెస్టులను ఖండిస్తున్నాం



**కోదాడ, మార్చి 25 (జనం సాక్షి):** ముందస్తు అరెస్టులను ఖండిస్తున్నామని లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి భూక్యా కోట్యా నాయక్ అన్నారు. బుధవారం గిరిజన సంక్షేమ శాఖలో పెండింగ్ లో ఉన్న సబ్సిడీ నిధుల విడుదలకు హైదరాబాద్ లో గిరిజన సంక్షేమ భవన్ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీస్ గిరిజన నాయకులను ముందస్తుగా అదుపులో తీసుకున్న నేపథ్యంలో వారు మాట్లాడుతూ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని అధికారం చేపట్టి రెండున్నర సంవత్సరాలుగడుస్తున్నప్పటికీ గిరిజనులకు హామీ ఇచ్చిన చేవెళ్ల డిక్లరేషన్ ప్రకటించలేదని తెలిపారు. ఈ అసెంబ్లీ సమావేశలలో ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీ ప్రకారం అనేక సంక్షేమ పథకాలను గిరిజనులకు చేరే విధంగా చర్య తీసుకోవాలని, బడ్జెట్ ను మరో సారి సరిచూసుకుని హామీల అమలుకు అనుగుణంగా మార్చాలని, గిరిజన సంక్షేమం కోసం సబ్సిడీ నిధులను విడుదల చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి డిమాండ్ చేస్తోంది అన్నారు. హైదరాబాదు నగరంలో సేవాలాల్ మహారాజ్ విగ్రహావిష్కరణ, మరియు ట్రైకార్ నిధులని వెంటనే విడుదల చేయాలని ఎల్ హెచ్ పి డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి రాష్ట్ర నాయకులు భూక్య రవి నాయక్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన సర్పంచ్ పక్కిరు లత నర్సిరెడ్డి



**భూదాన్ పోచంపల్లి, మార్చి 25 (జనంసాక్షి):** మండలంలోని పెద్దగూడెం గ్రామంలో కాసుల మంగమ్మ శ్రీనివాస్ గౌడ్ నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ పక్కిరు లత నర్సిరెడ్డి హాజరై ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ, వార్డు మెంబెర్స్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు అవసరం

## కమిషనర్‌కు కౌన్సిలర్ల వినతి



**భువనగిరి టౌన్, మార్చి 25 (జనంసాక్షి)** పట్టణంలో రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని నీటి ఎద్దడి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని 22, 23వ వార్డుల కౌన్సిలర్లు బర్రె పూజిత జహంగీర్, జాలిగం విఘ్నేష్ మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పట్టణంలోని బోర్లను తక్షణమే ఫ్లషింగ్ చేసి మోటార్లు మరమ్మతులు చేయాలని కోరారు. అలాగే వీధి దీపాలు, అత్యవసర సౌకర్యాలకు సంబంధించిన అంశాలను మున్సిపల్ సమావేశంలో ఎజెండాగా చేర్చి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బర్రె నరేందర్, ఐలాపురం బాబు, కరకాల రమేష్, క్రాంతి, బాబు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధ తల్లిదండ్రుల విషయంలో ప్రభుత్వ నిర్ణయం హర్షనీయం

## టీటీడీపీ రాష్ట్ర మాజీ కార్యదర్శి రాపోలు నరసింహ



**రామన్నపేట, మార్చి 25 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తల్లిదండ్రులను వారి సంతానం నిరాదరణకు గురి చేసిన సందర్భాల్లో, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేటు ఉద్యోగులు, ప్రజా ప్రజా ప్రతినిధుల వారి జీతం నుండి కొంత శాతం లేదా నిర్దిష్ట మొత్తం కట్ చేసి తల్లిదండ్రుల ఖాతాల్లో జమ చేసే విధంగా బిల్లు తీసుకురావడం నిజంగా అభినందనీయమైన విషయం అని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి రాపోలు నరసింహా అన్నారు. ఈ నిర్ణయం వృద్ధ తల్లిదండ్రుల భద్రతకు తోడ్పడటమే కాకుండా, కుటుంబ బాధ్యతలను గుర్తు చేసే ముఖ్యమైన చర్యగా నిలుస్తుందని ఇందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అయితే వాస్తవ పరిస్థితుల్లో చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలపై ఫిర్యాదు చేయరు. అది తల్లిదండ్రుల గొప్పతనం.. కుటుంబ పరువు, సంబంధాల మధ్య దూరం పెరగడం, మానసిక ఒత్తిడి వంటి కారణాల వల్ల వారు నిశ్శబ్దంగా బాధను భరిస్తూ కంట నీరు పెడుతున్నారు ఇది నిజం.. కాబట్టి, తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినా చేయకపోయినా, వారి సంతానం జీతం నుండి కొంత మొత్తాన్ని నేరుగా తల్లిదండ్రుల ఖాతాల్లో జమ చేసే విధంగా ప్రభుత్వం ఆలోచన చేయాలన్నారు. ఇది సాధ్యం కాకపోతే ప్రభుత్వం స్వయంగా ఎలాంటి షరతులు లేకుండా ప్రతి వృద్ధునికి ఆసరా పెన్షన్‌ను అందించే విధానం అమలు చేయాలన్నారు. ఇలా చేస్తే కుటుంబాల్లో అనవసరమైన వివాదాలు తగ్గి, రక్త సంబంధాల్లో గౌరవం మరియు ప్రేమ నిలుస్తాయని ఈ విషయంపై ప్రభుత్వం మరింత సమగ్రంగా ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు.

# బాలల పరిరక్షణ అందరి బాధ్యత

**బాలల చట్టాలపై అవగాహన, బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు**

**అవగాహన కల్పిస్తున్న ఎల్ సి పి ఓ నాగరాజు, సోషల్ వర్కర్ శ్రీలక్ష్మి**



**పెన్ పహాడ్, మార్చి 25 (జనంసాక్షి) :** గ్రామాలలో బాలల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని బాలల పరిరక్షణ విభాగం లీగల్ ఆఫీసర్ బి. నాగరాజు, సోషల్ వర్కర్ వి. శ్రీలక్ష్మి అన్నారు .బుధవారం మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మిషన్ వాత్సల్య పథకం, బాలల చట్టాలపై గ్రామ సర్పంచ్ వరికల్లు పద్మ శ్రీనివాస్ అధ్యక్షతన అవగాహన కల్పించి వివిధ శాఖల తో గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యవివాహాల నిర్మూలన, బాలలపై లైంగిక వేధింపులు నివారణ, బాలల దత్తత విధానం, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, అనాథ బాలల పరిరక్షణ, చట్టాలపై అవగాహన కల్పించారు. బాలల పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని తెలిపారు.బాలలపై వేధింపులు దాడులు, అక్రమ రవాణా నిర్మూలన, జరిగినప్పుడు వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి సమాచారం అందించాలని కోరారు. అనంతరం వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ దేవరం ప్రభాకర్ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎస్ కే హనీఫా, చైల్డ్ లైన్ కేస్ వర్కర్ డి కిరణ్, ప్రధానోపాధ్యాయులు పి. వెంకన్న, ఎం సావిత్రి, ఎంఎల్ హెచ్ పీ ప్రియాంక, ఏఎన్ఎం జి మాధవి, యూత్ మెంబర్ వరికల్లు ప్రవీణ్, గ్రామ పెద్దలు వరికల్లు శ్రీనివాస్, అధికారులు,బాలల తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# గ్రామ సర్పంచుల హక్కులను సాధిద్దాం

- దేశ ప్రగతిలో సర్పంచుల భాగస్వామ్యం వెలకట్టలేనిది
- జిల్లా సర్పంచుల పోరం అధ్యక్షుడిగా కొప్పుల వెంకటరెడ్డి నియామకం
- యాదాద్రి భువనగిరి జిల్లా సదస్సులో రాష్ట్ర వ్యవస్థాపక సాధాని భూమన్న యాదవ్






**భువనగిరి,మార్చి 25 (జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్రంలోని నూతన గ్రామపంచాయతీ సర్పంచులుగా ఎన్నికైన సర్పంచుల సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధన కోసం ఐక్య పోరాటాలు చేయాలని తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు సౌధాని భూమన్న యాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని స్థానిక వివేరా హోటల్లో జిల్లా సర్పంచుల చైతన్య సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సౌధాని భూమన్న యాదవ్ హాజరై మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్నా స్వరాజ్యం సాధించడానికి గ్రామ ప్రథమ పౌరులు సర్పంచుల ద్వారానే సాధ్యమవుతుందని ఆనాడే మహాత్మా గాంధీ బోధించారని అన్నారు. నేడు వారి ఆశయ సాధనకు పాటుపడుతున్న సర్పంచ్లకు అనేక సమస్యలతో సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని గ్రామాలకు ఎన్నికైన సర్పంచులు గ్రామంలోని ప్రజా సమస్యలతో పాటు గ్రామ అభివృద్ధికి సంక్షేమానికి 24 గంటలు కృషి చేస్తున్న సర్పంచుల వేతనాలను 6500 నుండి 25 వేల వరకు పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా కేంద్ర నిధులు రాష్ట్ర నిధులు పాటు గ్రామాలలోని సొంత గ్రామ పనుల నిధులను వెంటనే ఫ్రీజింగ్ తొలగించాలని ఆయన కోరారు. గ్రామ సర్పంచులు ప్రజాసేవలో మంచి గుర్తింపు తీసుకొచ్చి గ్రామాలకు ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఆయన సూచించారు.యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా కొప్పుల వెంకటరెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలుగా టేకు మంజుల, ప్రధాన కార్యదర్శిగా గిరి కంటి నిరంజన్ గౌడ్ ఉపాధ్యక్షులుగా తాండ్రా నారాయణస్వామి,జెన్నా సిద్దులు,ఇటమోని గీతా యాదవ్, కార్యదర్శిగా చిన్నం బీరప్ప, ప్రచార కార్యదర్శి భూక్య రాజారాం నాయక్ సహాయ కార్యదర్శి ఒగ్గు రవళి రాణా ప్రతాప్ కోశాధికారిగా కాసులు అంజయ్య. ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు కొప్పుల వెంకటరెడ్డి మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడిగా నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, కమిటీకి జిల్లా సర్పంచులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు సర్పంచుల సమస్యల పరి ష్కారానికి ఎల్లవేళలా అండగా ఉంటానని సర్పంచ్ హక్కుల సాధనకు తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, సర్పంచ్ల ఫోరం ప్రధాన కార్యదర్శి కీర్తి రామకృష్ణ, రాష్ట్ర కార్య దర్శి అవినాష్, రాష్ట్ర ఉపాధ్య క్షులు నరసింహులు, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సుర్వి మల్లేష్ గౌడ్,రాష్ట్ర సలహాదారులు రవీందర్ యాదవ్, జిల్లాలోని వివిధ మండల ఫోరం అధ్యక్షులు,వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామానికి ఎల్ఈడి లైట్లు విరాళం

**వలిగొండ, మార్చి 25 (జనంసాక్షి)** మండలంలోని సుంకిశాల గ్రామానికి చెందిన ఎన్నారై పైళ్ల మల్లారెడ్డి తన ఊరి అభివృద్ధి కోసం తన వంతుగా రెండు లక్షల వ్యయంతో 150 ఎల్ఈడి లైట్లు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో పైళ్ల సంధ్యారాణి ఉపేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ మంగ జగన్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి స్థలం కేటాయింపు పట్ల హర్షం

**ఆర్డీఆర్ భవనంగా నామకరణం చేస్తాం**



**సూర్యాపేట(జనంసాక్షి):** జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయ భవన నిర్మాణం మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి కల అని,అది నేడు సీఎం రేవంత్ రెడ్డి రూపంలో సాకారమైందని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, పూర్వ డీసీసీ అధ్యక్షుడు, తెలంగాణ వ్యవసాయ,రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఏడు జిల్లాల కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల భవన నిర్మాణానికి స్థల కేటాయింపులు చేయగా అందులో భాగంగా జిల్లా కేంద్రంలోని కుడకుడ రోడ్డులో కేటాయించిన ఎకరం స్థలాన్ని భవన నిర్మాణం కోసం పరిశీలించి మాట్లాడారు.సంవత్సరం పూర్తయ్యేలోగా భవన నిర్మాణాన్ని పూర్తి చేసుకొని ఆర్డీఆర్ భవనంగా నామకరణం చేసుకుందామన్నారు.ఈ విషయమై పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో కలసి విన్నవించడంతో పాటు త్వరలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా భూమి పూజ నిర్వహింపజేసి దామోదర్ రెడ్డి భవనంగా నామకరణం చేయనున్నట్లు తెలిపారు.

## అనుముల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా పోలా సైదులు ఏకగ్రీవ ఎంపిక

**హాలియా, మార్చి 25 జనంసాక్షి:** అనుముల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా పోలా సైదులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హాలియాలోని లక్ష్మీనరసింహ గార్డెన్‌లో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆర్యవైశ్యులు కలిసి ఈ నిర్ణయం తీసుకున్నారు.ఈ సందర్భంగా పోలా సైదులు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఎన్నిక చేసిన ఆర్యవైశ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హాలియా ఆర్యవైశ్య గౌరవ అధ్యక్షులు మిట్టపల్లి వాసులు, రైస్ మిల్లర్స్ సంఘం అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి, అనుముల మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు వీరమళ్ళ కృష్ణయ్య, నల్గొండ జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు చీదెళ్ల లింగయ్య, సాయిబాబా గుడి అధ్యక్షులు తెలపోలు శేఖర్ పాల్గొన్నారు. అలాగే హాలియా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మంచుకొండ ప్రభాకర్, కిరాణా వ్యాపారుల సంఘం అధ్యక్షుడు చిట్టిపోలు శ్రీనివాసులు, చీదెళ్ల రాంబాబు, కొత్త మాస శ్రీను, కొండూరు శోభన్ బాబు, కొండూరు వెంకటేశ్వర్లు, ఊర వేణు, యాదయ్య, ఈదయ్య, పాంపాటి వెంకటేశం, పాంపాటి శ్రీనివాసులు, వెంకట శ్రీనివాసులు, వాసవి సంఘం అధ్యక్షుడు కేశవ శేఖర్, మంచుకొండ వెంకటేశ్వర్లు, నాంపల్లి రవి తదితరులు హాజరయ్యారు.

జనంసాక్షి

# గ్రామాలలోని ప్రజలు భక్తిశ్రద్ధలను అలవర్చుకోవాలి

శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన భూమి పూజకు విశిష్ట అతిథులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు గ్రామంలో దేవాలయ నిర్మాణానికి సహకరించిన స్థల దాతలతోపాటు విరాళాన్ని అందించిన దాతలను ఆయన అభినందించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సర్పంచిగా గెలుపొందిన భూక్య రాజు నాయక్ దేవాలయాన్ని నిర్మించడం మంచి పరిణామం అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇరిగేషన్ అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని గోదావరి జలాలు సూర్యాపేట డివిజన్లోని ఆర్ డి ఆర్ ఎస్సారెస్పీ కాలువల ద్వారా మండలంలోని చివరి భూములకు సాగునీరు సరిపడా అందడం లేదని కేవలం 61 నెంబర్ వరకే రైతులకు నీరు అందుతుందని దీంతో రైతులు తమకు అనేకమంది ఫోన్ చేసి ఆందోళన చెందుతున్నారని అన్నారు, ఇది తమ ప్రభుత్వ వైఫల్యం కాదని దీన్ని అధిగమించడం కోసం మూసినదిని ప్రక్షాళన చేసి ప్రణాళిక ప్రకారం రామచంద్రపురం వద్ద ఉన్న మూసి నది జలాలు గోదావరి జలాలను అనుసంధానం చేసి ఎత్తిపోతల ద్వారా ఆత్మకూర్ ఎస్ మండలం వరకు చేరవేస్తే అక్కడినుండి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న పెన్ పహాడ్ మండలంలోని చివరి భూముల వరకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని రైతులు అర్థం చేసుకొని సంయమనం పాటించాలని తెలిపారు. తమ తాతలు తండ్రులు వేలాది ఎకరాలను దేవాలయాలకు దార దత్తం చేశారని తాను విద్య, వైద్యానికి ఇబ్బంది పడుతున్న వారికి సహకారం అందించేందుకు నూతనంగా ఆలోచన చేపట్టినట్లు సర్వోత్తమ్ రెడ్డి తెలిపారు. శంకుస్థాపన భూమి పూజకు విచ్చేసిన నాయకులకు పురోహితులు వజ్రాల సతీష్ శర్మ, చేరాల భాస్కరాచారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఆలయ నిర్మాణానికి మాజీ మార్కెట్ చైర్మన్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి తూముల భుజంగరావు ఆలయంలో ఏర్పాటు చేయనున్న ఆంజనేయ విగ్రహాన్ని అందిస్తానని ప్రకటించగా స్థానిక సర్పంచ్ రాజు నాయక్ 2 లక్షల విరాళం తో పాటు నిర్మాణానికి స్టీల్ను అందిస్తానని హామీ ఇవ్వగా, ఉప సర్పంచ్ మాలోత్ వరలక్ష్మి వెంకన్న లక్ష రూపాయలు విరాళాలను ప్రకటించగా పలువురు దాతలు ముందుకొచ్చి వారి విరాళాన్ని ప్రకటించారు, ఈ సందర్భంగా ధర్మాపురం నుండి గంగ్లితండ గ్రామానికి రహదారి సరిగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు తెలపడంతో కోటి 90 లక్షలతో రహదారి నిర్మాణం మంజూరు అయిందని నాయకులు తెలిపారు. కాగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు ఇందుకు వర్షం వ్యక్తం చేసి లింగాల నుండి అన్నారం వరకు, ధూపహడ్ నుండి చెట్ల ముకుందాపురం వరకు, చీదేళ్ల నుండి మాదారం వరకు, చీదేళ్ల నుండి చెట్ల ముకుందాపురం వరకు, దుబ్బ తండ నుండి ఈదుల వాగు తండ మీదుగా నేలమర్రి,మాదారం వరకు రహ దారులు అధ్వానంగా ఉన్నాయని వాటికి కూడా నిధులు మంజూరు అయ్యేలా చూడాలని నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. అందుకు స్థానిక మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కోదాడ శాసనసభ్యులు ఉత్తం పద్మావతి తో మాట్లాడి రోడ్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని సర్వోత్తమ్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ భూక్య రాజు నాయక్, ఉపసర్పంచ్ మాలోతూ వరలక్ష్మి వెంకన్న, సూర్యాపేట కౌన్సిల్ సభ్యులు దిలీప్ రెడ్డి, నాయకులు గుండు వెంకన్న, సుంకర సుజాత, లకావత్ వీరన్న,దస్రు నాయక్, బాలు, నాగేశ్వరరావు, బద్రి, సుందర్, సైదులు, ఫకీరా, లింగయ్య, సిద్దు, శ్రీను, అశోక్, లింగా, వార్డు సభ్యులు నాగు, సాగర్, కళ్యాణ్, మహిళలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం

### గ్రామ పంచాయతికి వీధి దీపాల బహుకరించిన సీఐ గంటెపాక చిన్న నర్సింహా

**రామన్నపేట, మార్చి 25 (జనంసాక్షి):** మునిపంపుల గ్రామ పంచాయతికి వీధి దీపాల బహుకరణ అభినందనీయం అని సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. గ్రామ పంచాయతికి గ్రామ వాస్తవ్యులు ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ (నల్లగొండ )గంటెపాక చిన్న నర్సింహా సహకారంతో పద్దెనిమిది వేల రూపాయలు విలువగల ఎల్ఈడి లైట్లను బుధవారం గ్రామ పంచాయతీకి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో వీధి దీపాల అవసరాన్ని గుర్తించి బహుకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇదే స్పూర్తితో గ్రామ అభివృద్ధికి ఉద్యోగస్తులు, పుర ప్రముఖులు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ తాళ్ళ క్రాంతి కుమార్, వార్డు సభ్యులు మేకల రాములు, గంటెపాక శ్రీను గ్రామస్తులు మామిండ్ల కుమార్, ఆకుల శేఖర్, మామిండ్ల నర్సింహా, సిరిసాల కళ్యాణ్, గంగదారి నవీన్, ఎండీ రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణలో అజాగ్రత్త వద్దు

**శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న తహసీల్దార్ ఎన్ కరుణశ్రీ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి: తహశీల్దార్ ఎన్. కరుణశ్రీ**



**గుర్రంపోడు: మార్చి 25 (జనంసాక్షి)** బీఎల్ఓలు (బూత్ స్థాయి అధికారులు) గ్రామాల్లో ఎన్నికల నిబంధనల ప్రకారం బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని తహశీల్దార్ ఎన్ కరుణశ్రీ అన్నారు. బుధవారము మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో బీఎల్ఓలకు, బీఎల్ సూపర్వైజర్లకు ప్రత్యేక ఓటరు జాబితా ప్రక్షాళనపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ కొత్త ఓటర్ల నమోదు, జాబితాలో మార్పులు–చేర్పులు, మరణించిన వారి పేర్ల తొలగింపు, పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతుల కల్పనపై అవగాహన కల్పించారు. ఓటరు జాబితా సవరణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని, తప్పులు దొర్లితే బీఎల్ఎలదే బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిటి మల్లికార్జున్ రావు,జూనియర్ అసిస్టెంట్లు గోవర్ధన్, యాదగిరి, రామక్రిష్ణ, సందీప్, జీపీఓలు శ్రీనివాస్, పురుషోత్తం తదితరులుపాల్గొన్నారు.

# గురుకుల ప్రవేశ పరీక్షల్లో పిట్టలగూడెం విద్యార్థుల ప్రభంజనం

## ఏడుగురు విద్యార్థుల ఎంపిక.: ప్రధానోపాధ్యాయుడు నరసింహ

**గుర్రంపోడు, మార్చి 25)(జనంసాక్షి)** గుర్రంపోడ్ మండల పిట్టలగూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గురుకుల పాఠశాలకు 5వ తరగతి ప్రవేశ పరీక్షలో అద్భుత ప్రతిభ కనబరిచారు. బుధవారం రోజు వచ్చిన రిజల్ట్ లో పిట్టలగూడెం పాఠశాల నుండి మొత్తం 10 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, అందులో ఏడుగురు విద్యార్థులు ప్రతిష్టాత్మక గురుకులాలకు ఎంపికై పాఠశాల పేరును నిలబెట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహ మాట్లాడుతూ, ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదల వల్లే ఈ ఘనత సాధ్యమైందని హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఇంతటి ప్రతిభ కనబరచడం గర్వకారణమని పేర్కొన్నారు.



**ఎంపికైన విద్యార్థుల పేర్లు**

పెరిక అజయ్ సింహ,పెరిక ధనుష్, పగిడిమర్రి పావని,పగిడిమర్రి తేజశ్రీ, బొంగరాల సహస్ర, పైసా అంజలి,మీసాల పరి విశ్వనాథ్, ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, నాగలక్ష్మి టీచర్ మాట్లాడుతూ, విద్యార్థులను మొదటి నుండి పోటీ పరీక్షలకు సిద్ధం చేయడం వల్లే ఈ మెరుగైన ఫలితాలు వచ్చాయని తెలిపారు. విద్యార్థుల విజయం పట్ల తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ కార్మికలపై మొండి వైఖరి వీడాలి

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన. హుస్సేన్




**హుజూర్ నగర్,(జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ కార్మికలపై మొండి వైఖరి వీడాలననీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్ డిమాండ్ చేశారు. బుధవారం హుజూర్ నగర్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం ఎంపీ ఓ లావణ్య కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన. హుస్సేన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలపై కేంద్ర ప్రభుత్వం నిరంతరం దాడులు కొనసాగిస్తున్నదని విమర్శించారు. గ్రామీణ పేదల ప్రాణాధారమైన ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరిచే కుట్రలు జరుగుతున్నాయని, నిధులు తగ్గించడం, పనిదినాలు కోత పెట్టడం రెండుసార్లు ఫోటో తీయడం ద్వారా పని ప్రదేశంలో సిగ్నల్ లేక పని చేసిన మార్చురు పడే పరిస్థితి లేకా కార్మికులను తీవ్ర సంక్షోభంలోకి నెట్టేస్తున్నారని అన్నారు. ఇది పేదల జీవనోపాధిని పూర్తిగా కుదించే చర్య అని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాల్సిన బదులు కుదించడం అనేది పూర్తిగా అన్యాయం అని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన గట్టిగా డిమాండ్ చేస్తూ పట్టణ పేదలకు వెంటనే ఉపాధి హామీ పనులు కల్పించాలి. వి బి జి రాంజీ బిల్లులు రద్దు చేయాలి. యధావిధిగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి. లేబర్ కోడ్స్ రద్దు చేయాలి. విద్యుత్ సంస్కరణల చట్టం రద్దు చేయాలి, రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు హామీ ఇవ్వాలి, పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు కట్టి ఇవ్వాలి, విద్యార్థుల పెండింగ్ స్కాలర్షిప్లు మరియు ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి, పెండింగ్ త్రాగు, సాగు నీటి ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉపాధి హామీ పనిదినాలను కనీసం 200 రోజులకు పెంచాలని, రోజువారీ వేతనాలను 600కు పెంచి జీవనానికి సరిపడే విధంగా చెల్లించాలని, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను కాపాడకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. ప్రస్తుతం దేశంలో పెరుగుతున్న ధరల భారంతో పేదలు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ పరిస్థితుల్లో ఉపాధి హామీ పథకం మరింత బలంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. పేదల సమస్యలను పట్టించుకోకుండా కార్పొరేట్ అనుకూల విధానాలు అమలు చేయడం దుర్మార్గమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు షేక్ .సైదా మేగడ .రాములు నెట్టెం. వెంకటేశ్వర్లు బండి. గోపి సేలం. బుచ్చిబాబు పోలె బోయిన. బాల సైదులు తేలూరి. శీను రమేష్. సైదులు. సీతారాములు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టుగా జీవితం త్యాగానికి నిదర్శనం

## బాధిత కుటుంబాలకు సీపీఐ(ఎం) నేతల పరామర్శ

కారేపల్లి, మార్చి 25(జనంసాక్షి) :
కమ్యూనిస్టుగా జీవించటం సేవాత్యాగనిరతికి నిదర్శనమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. బుధవారం కారేపల్లి మండలం జైత్రాంతండా, తవిసిబోడు, పాటిమీదిగుంపు, విశ్వనాథపల్లి గ్రామాల్లో మృతి చెందిన, అనారోగ్యంతో బాధపడుతున్న సీపీఐ(ఎం) కుటుంబాలను నున్నా నాగేశ్వరరావు పరామర్శించారు. జైత్రాంతండా లో ఇటీవల మృతి చెందిన సీపీఐ(ఎం) నేత పిప్పల కృష్ణ సతీమణి సుభద్ర సంస్మరణ కార్యక్రమానికి హాజరైన ఆయన సుభద్ర చిత్రపటానికి పూలమాలలు వేసిని నివాళ్లు అర్పించారు. కుటుంబాన్ని ఓదార్చారు. ఈసందర్భంగా మాట్లాడుతూ భర్త పిప్పల కృష్ణ నాయకుడిగా పోరాటాలలో ముందుండగా ఆయనకు వెన్నదన్నుగా సుభద్ర నిలిచి ప్రోత్సహించారన్నారు. పోడు, కూలీ, మహిళ చైతన్య కార్యక్రమాలలో సుభద్ర పాల్గని ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ప్రజలను చైతన్యం చేయటం కమ్యూనిస్టుల కర్తవ్యమన్నారు. ప్రపంచంలో జరుగుతున్న పరిణమాలకు అమెరికా అధిపత్య ద్రోరణే కారణమన్నారు. సామ్రాజ్యవాద విధానంతో చిన్న దేశాలపై పెత్తనం సాగించి అక్కడి వనరులను దోచుకోవటమే అమెరికాపనిగా పెట్టుకుందన్నారు. అలీన విధానంతో తటస్థ దేశం పేరున్న భారత్‌దేశంను అమెరికాకు సాగిలపడేలా ప్రధాని మోడీ చేస్తున్నారని విమర్శించారు. రాష్టంను ఏలుతున్న కాంగ్రెస్ ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజావ్యతిరేకతను మూటకట్టుకుంటుందన్నారు. సమాజంలోని పరిస్థితులను ప్రజలకు వివరించి పోరాటాలకు సన్నద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం



తవిసిబోడులో ఇటివల మరణించిన రేమళ్ల బిక్షం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. పాటిమీదిగుంపులో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు, సూరబాక ధనమ్మ, నాయకులు గుగులోత్ మోత లు అనారోగ్యంతో బాధపడుతుండటంతో వారిని పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. విశ్వనాథపల్లిలో సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ వడ్డే అజయ్‌బాబు పరామర్శించారు. ఈకార్యక్రమంలో జిల్లా సీపీఐ(ఎం) కార్యదర్శివర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర, వైరా డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, మండల నాయకులు మన్నెం బ్రహ్మయ్య, రేమళ్ల వీరస్వామి, బానోత్ కిషన్, రేమళ్ల బాబు, నూనావత్ వెంకన్న, రవి, ధరావత్ విజయ, పిప్పల కృష్ణ, పిప్పల రణదీవే, సురభాక సరవయ్య తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితులకు మార్కెట్ రేటు ప్రకారం

# పరిహారం ఇవ్వాలి

## రైల్వే డీఎంకు సర్పంచ్ టోని వినతి

**కారేపల్లి, మార్చి 25(జనంసాక్షి) :**



డోర్నకల్ నుండి భద్రాచలం రోడ్ వరకు నూతనంగా ఏర్పాటు చేస్తున్నరైల్వే డబ్లింగ్ ట్రాక్‌కోసం రైతుల నుండి భూమిని సేకరించారని వారికి మార్కెట్ రేటు ప్రకారం పరిహారం ఇవ్వాలని సింగరేణి సర్పంచ్ మేదరి వీరప్రతాప్(టోనీ) రైల్వే డీఆర్ఎంను కోరారు. దీనికి సంబంధించి ఆయన డీఆర్ఎంకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ డబ్లింగ్ ట్రాక్ నాన్ ఏజన్సీ ప్రాంతమైన సింగరేణి రెవిన్యూ నుండి వెళ్తుందని, సింగరేణిలో భూమి మార్కెట్ రేట్లు అధికంగా ఉన్నాయన్నారు. పట్టణాలతో సమానంతో సాగుభూమి, ఇండ్ల స్థలాలు, ఇండ్లు రేట్లు ఉన్నాయని రైల్వే ట్రాక్‌తో నిర్వాసితులవుతున్న వారు మరో చోట స్థలాలు కొనుగోలు చేయలేని స్థితిలో ఉన్నారన్నారు. సింగరేణి గ్రామ పరిధిలో 80 మంది రైతులకు ప్రభుత్వ రేటు ప్రకారం పరిహారం ఇస్తామని అధికారులు తెల్పటం తగదన్నారు. సాగు భూమి ఎకరాకు రూ.90 లక్షలు, ఇండ్ల స్థలాలు గజం కు రూ.20వేలు ఇప్పించి పేదలకు న్యాయం చేయాలని కోరారు. కారేపల్లి క్యాబిన్ సమీపంలో 70 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన రైల్వే గేట్ ను మూసి వేసి నిర్ణయాన్ని విరమించుకోవాలని రైల్వే అధికారులను కోరారు. రైల్వే క్యాబిన్ రైల్వే గేట్ ద్వారా 300 మంది రైతులు పొలాలకు వెళ్తున్నారని గేట్ మూసివేస్తే రైతుల రాకపోకలకు ప్రత్యామ్నాయం లేదన్నారు. రైల్వే గేట్ ను అదే స్థానంలో ఉంచాలని వినతిలో కోరారు.

**కారేపల్లిలో ఆగని డీఆర్వో**

దక్షిణమధ్య రైల్వే డీఆర్వో బుధవారం భద్రాచలం రోడ్ వైపు వెళ్తూ కారేపల్లి జంక్షన్ రైల్వే స్టేషన్ పరిశీలిస్తారని ఆశించిన గ్రామస్తులకు డీఆర్వో కారేపల్లిలో ఆగకుండానే వెళ్లారు. రైల్వే ట్రాక్ నిర్వాసిత సమస్యలను వివరించాలని, వినతి పత్రం ఇవ్వాలని ఆకాంక్షించినసర్పంచ్ మేదరి వీరప్రతాఫ్(టోనీ) డీఆర్వో కారేపల్లి స్టేషన్ దిగకుండా రైల్వే బోగిలో ఉండటంతో వినతిపత్రాన్ని చూపుతూ నిర్వాసిత రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.



అభివృద్ధి పేరుతో

# అక్రమ మట్టిదందా

## అడ్డుకున్న గుట్టకిందిగుంపు గ్రామస్తులు



**కారేపల్లి, మార్చి 25(జనంసాక్షి) :**
ఎఫ్‌సీఐ గోదాం నిర్మాణ పనులు చేజిక్కించుకున్న గుత్తేదారు అభివృద్ధి పేరుతో అక్రమ మట్టిదందా సాగిస్తున్నారని గుట్టకిందిగుంపు సర్పంచ్ ఉండం రాఘవులు, గ్రామస్తులు ఆరోపించారు. గుట్టకిందిగుంపు గ్రామపంచాయతీ పరిధిలోని గుట్టపై గోదాం నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయటంతో పనులకు టెండర్ దక్కించుకున్న గుత్తేదారు అక్కడి మట్టిని రాత్రి, పగలు టిప్పర్లతో తరలించి అమ్మకాలు సాగిస్తున్నారని దీంతో పర్యావరణ దెబ్బతినటం, చుట్టుపక్కల పంటలు దెబ్బతింటున్నాయని గ్రామస్తులు అగ్రహం వ్యక్తం చేస్తూ గ్రామస్తులు టిప్పర్లను అడ్డుకోని ఆందోళన చేపట్టారు. గోదాం ప్రాంతానికి అనుకోని ఉన్న ఫారెస్టు భూమిలో సైతం తవ్వసాగిస్తూన్నారని ఫారెస్టు అధికారుల హెచ్చరికలతో దానిని ఆపారన్నారు. ఆవేదన వ్యక్త చేశారు. గోదాం పనులు చేయాల్సిన గుత్తేదారు ఆ పనులు ప్రారంభించకుండా మట్టి అమ్మకాలు సాగిస్తూ రూ.లక్షలు గడిస్తున్నారన్నారు. బహిరంగంగా మట్టితరలిస్తున్నా అధికారులకు తెలిసిన పట్టించుకోవటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మట్టి అక్రమ తవ్వకాలను అపకపోతే పెద్దఎత్తున అందోళన చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు ఈసం లక్ష్మీనర్సు, ఉండం నవీన్, చేల అంజయ్య, ఈసం పాపయ్య, ఈసం సుధాకర్, కోటయ్య, రమేష్, సోమయ్య, కుంజ రాములు, సంజీవరావు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు - వదంతులను నమ్మవద్దు

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్..

**నల్లగొండ ప్రతినిధి,జనంసాక్షి:**
జిల్లాలో పెట్రోల్ , డీజిల్ కొరత ఎక్కడా లేదని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న అసత్య వదంతుల కారణంగా ప్రజలు అనవసర ఆందోళనకు గురవుతూ, ఒకేసారి పెద్ద సంఖ్యలో పెట్రోల్ బంకులకు వెళ్లి ఇంధనం నింపించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆయన తెలిపారు.జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకుల్లో సరిపడా ఇంధన నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఇంధన సరఫరా నిరంతరంగా కొనసాగుతున్నదని పేర్కొన్నారు. ఎటువంటి కొరత పరిస్థితి లేదని, ప్రజలు అవసరానికి మించి ఇంధనం నిల్వ చేసుకోవడానికి ప్రయత్నించవద్దని సూచించారు. అలా చేయడం వల్ల ఇతరులకు అసౌకర్యం కలగడంతో పాటు అనవసర గందరగోళ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు.సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న నిర్ధారించని సమాచారాన్ని నమ్మకూడదని, అలాంటి సమాచారాన్ని ఇతరులకు పంపించడం ద్వారా వదంతులు వ్యాప్తి చెందకుండా ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ సూచించారు. ప్రజలు తమ సాధారణ అవసరాల మేరకే ఇంధనం వినియోగించుకోవాలని, ఎలాంటి భయభ్రాంతులకు గురికావద్దని కోరారు.జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉన్నారని, వదంతులు వ్యాప్తి చేయడం లేదా ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే చర్యలకు పాల్పడితే, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.



## శివారెడ్డి గూడెంలో ఘనంగా శ్రీరామ మహా యజ్ఞం

భూదాన్ పోచంపల్లి, మార్చి 25 (జనం సాక్షి):
మండలంలోని శివారెడ్డి గూడెం గ్రామంలో శ్రీ రామాంజనేయ స్వామి వారి 24వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం, బుధవారం రెండు రోజుల పాటు శ్రీరామ మహా యజ్ఞాన్ని ఆలయ చైర్మన్ మేకల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ యజ్ఞాన్ని దేవాలయ ప్రధాన అర్చకులు చేర్వేల సంతోష్ కుమార్ శర్మ శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వారాల వెంకటరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వారాల రామచంద్రారెడ్డి, కోశాధికారి బొక్క మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి మేకల చొక్కా రెడ్డి, ప్రచార కార్యదర్శి దుంపల ముని భగవాన్, సంయుక్త కార్యదర్శి మేకల రవీందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు వారాల వాసుదేవ రెడ్డి, చిలుకల మల్లేష్, మేకల రామలింగారెడ్డి, వంగేటి సత్తిరెడ్డి, వారాల రాజగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

